



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 05 జులై 2025 పేజీలు 06


మహనీయుల స్ఫూర్తిని

## భావితరాలకు అందిద్దాం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాలలో పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాల్గొని పీడిత ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి అమరుడయ్యాడని, ప్రజా ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారని తెలిపారు. ( మిగితా...2లో )

## డ్రోన్లు వస్తున్నాయి.. డోంట్ వర్రీ...!

- సస్యరక్షణలో కీలకము కానున్న డ్రోన్లు
- పంట పొలాలపై పిచికారి డ్రోన్లు మేలు
- ఖరీఫ్ లోనే విస్తృత పరిశోధనలు
- 6 గంటల్లో 30 ఎకరాల్లో పిచికారి





## అటవీ ప్రాంతాలకు

### మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్‌సి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించగా, అందులో 9



ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన 7 ప్రాజెక్టుల విషయంపై డాక్యుమెంటేషన్, నివేదికలు పూర్తి చేయాల్సిన కారణంగా పరిశీలనను వాయిదా వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ చట్టాలను పాటిస్తూ గ్రామాల మధ్య రహదారి కనెక్టివిటీ, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాజెక్టులు చేపట్టే ముందు పరివేశ్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతులకు సంబంధిత శాఖలు దరఖాస్తు చేయాలని, అవసరమైన మ్యాపులు, డీపీఆర్‌లు సమగ్రంగా సమర్పించాలని సూచించారు. అలాగే కడెం మండలం మైసం పెట్ గ్రామాన్ని పునరావాస గ్రామంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మని ప్యాకేజ్, అటవీ హక్కుల చట్టం కింద సాగు భూములకు పట్టాలు అందించే ప్రక్రియను ప్రారంభించామని పేర్కొన్నారు. పునరావాస గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ అధికారులు నాగిని భాను, రేవంత్ చంద్ర, ఆర్డీవో రత్న కల్యాణి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఏడీ ఎస్ఎల్ఆర్ సుదర్శన్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాల స్ఫూర్తితో

## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం




**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, యాదవ సంఘాల నాయకులు, వైశ్య సంఘాల నాయకులు, అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య, కొణిజేటి రోశయ్య చిత్రపటాల వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ( మిగితా..2లో )


ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వినియోగించుకొని

## ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు సౌకర్యాలను



సద్వినియోగపర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి వంటశాల,తరగతి గదులు,హాజరు పట్టిక,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను ( మిగితా..2లో )

కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య

## వర్ధంతి వేడుకలు

**నిర్మల్,జులై04,సూర్య మేజర్ న్యూస్ :**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు.దొడ్డి



కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను నేటి తరం భావిప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ఇతర శాఖల ఉద్యోగులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రోన్లు వస్తున్నాయి.. డోంట్ వర్రీ...!

- సస్యరక్షణలో కీలకము కానున్న డ్రోన్లు
- పంట పొలాలపై పిచికారి డ్రోన్లు మేలు
- ఖరీఫ్ లోనే విస్తృత పరిశోధనలు
- 6 గంటల్లో 30 ఎకరాల్లో పిచికారి

వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయి.పంటల సాగులో కూలీల ఖర్చులు తగ్గించి రైతుకు అదనపు ఆదాయం దక్కేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా సస్యరక్షణలో డ్రోన్లు వచ్చాయి.. మరో గత ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలపై మందులు పిచికారిలో డ్రోన్లు భాగస్వామ్యం అయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. 6 గంటల్లో 30 ఎకరాల పంటపై సస్యరక్షణ మందులు పిచికారి చేస్తున్నాయి.. సస్యరక్షణకు భారీగా ఖర్చులు చేసి పెట్టుబడుల భారంతో నలిగిపోతున్న రైతాంగానికి భవిష్యత్తులో డ్రోన్ తో పిచికారి కలిగించబోతోంది. కీటక శాస్త్ర విభాగంలోని సీనియర్ శాస్త్రవేత్తలు డ్రోన్ పరికరం తయారీలో పాత్ర పోషిస్తున్నారు. ఒక కూలీకి రోజుకు రూ. 400 ఖర్చు అవుతుండగా ఒక కూలీ చేసే పని పది నిమిషాల్లోనే డ్రోన్ పూర్తిచేస్తుంది.

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్,**


**ప్రత్యేక కథనం:**

తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయాన్ని బయటపడేయాలి. రైతులు సేద్యం చేసి ఉరేసుకొనే స్థితి మారాలి. దీనికి ఆ?ధునిక వ్యవసాయం ఒక్కటే పరిష్కారం. దీని కోసం సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్రకేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఈ రంగంలో గణనీయమైన విజయాలు సాధించింది. ఇందులో అతి ముఖ్యమైనది డ్రోన్లతో సస్యరక్షణ. దీని వల్ల భవిష్యత్తులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు ప్రయోజనం కలుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. వ్యవసాయంలో పాత పద్ధతులు మారాలి. అప్పుడే రైతులు కొత్త సవాళ్లను అధిగమించగలరు. ఈ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేస్తున్నారు. వ్యవసాయంలో సస్యరక్షణ ఒక ముఖ్యమైన విషయం. ఇందులో కూలీల ఖర్చు భారీగా ఉంటుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక ప్రత్యేకతల వల్ల రైతులు వ్యవసాయంలో ఇబ్బందుల్లో ఉన్నారు. సస్యరక్షణకు భారీగా ఖర్చు చేసి పెట్టుబడుల భారం కింద నలిగిపోతున్నారు. దీనికి పరిష్కారంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డ్రోన్లను వినియోగించడానికి పరిశోధనలు చేస్తున్నారు. కొత్త వ్యవసాయ పనిముట్ల తయారీలో రాష్ట్రంలో కొన్ని వ్యవసాయ పరిశోధన ప్రాంతాలకు దేశవ్యాప్త గుర్తింపు ఉంది.

తక్కువ ఖర్చుతో డ్రోన్లను ఉపయోగించి, తక్కువ సమయంలోనే ఎక్కువ విస్తీర్ణంలోని పంటకు క్రిమిసంహారక మందులు స్ప్రే చేసేందుకు కొన్ని జిల్లాల్లో ప్రయోగాలు జరుగుతున్నాయి. అధికారుల నేతృత్వంలో కీలక విభాగం సీనియర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో డ్రోన్ల వినియోగంపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి.

## 6 గంటల్లో 30 ఎకరాలకు పురుగుమందుల పిచికారి

డ్రోన్ వినియోగంతో ఏ సమయంలోనైనా, ఏ పంటకైనా సులభంగా స్ప్రే చేయవచ్చు. తక్కువ ఖర్చుతో.. అంటే ఒక కూలీకి ఇచ్చే



రూ.400తో ఒక ఎకరానికి కేవలం 10 నిమిషాల్లో స్ప్రే పూర్తి చేయవచ్చు. డ్రోన్లతో అన్ని రకాల పురుగు, కలుపు మందులు, ఆర్గానిక్ ద్రవణాలు, నీటిలో కరిగే ఎరువులను కూడ స్ప్రే చేయవచ్చు. కేవలం 6గంటల్లో 30ఎకరాల పంటకు స్ప్రే చేయవచ్చని శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. సాధారణంగా ఎకరా పొలానికి పురుగు మందులు పిచికారి చేయాలంటే 200 లీటర్ల నీరు అవసరం. అయితే డ్రోన్ ద్వారా కేవలం 10నుంచి 14లీటర్ల నీరు మాత్రం సరిపోతుంది. ఏ పంట మీద అయినా సరే 2-3 అడుగుల ఎత్తులో పొలమంతా సమానంగా స్ప్రే చేయడం డ్రోన్లతోనే సాధ్యమని వెల్లడైంది. పిచికారిలో 95శాతం నీటిని, 95శాతం సమయాన్ని, 25-40శాతం మందు ద్రావకాన్ని ఆదా చేస్తూ, తద్వారా పెట్టుబడి ఖర్చును కూడ తగ్గించుకోవచ్చని రుజువైంది. మందు మోతాదు 4వంతు తగ్గడం వల్ల పర్యావరణానికి కలిగే కాలుష్యాన్ని కూడ నివారించవచ్చు. వరిలాంటి పంటల్లో కూడ సుడిదోమలాంటి మొండి పురుగులను డ్రోన్ పిచికారి ద్వారా సమర్ధవంతంగా నివారించవచ్చు. పురుగుల మందుల వాడకం ద్వారా రైతుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు, దుష్ప ప్రభావాల నుంచి తప్పించవచ్చు.

## వచ్చే ఖరీఫ్ నుంచి పూర్తిస్థాయి పరిశీలనకు ఏర్పాట్లు

వచ్చే ఖరీఫలో ఆర్ఎఆర్ఎస్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పంట పొలాల్లో డ్రోన్ ల ద్వారానే పిచికారి చేయాలని నిర్ణయించారు. విస్తృత పరిశోధనలు జరుగుతున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో లో సాగయ్యే వివిధ పంటలపై ఆశించే క్రిమి కీటకాల నివారణకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, తక్కువ నీటితో పురుగు మందుల పిచికారి చేసి రైతుల్లో అవగాహన పెంచేందుకు శాస్త్రవేత్తలు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.

## డ్రోన్ పనిచేసే విధానాన్ని కూడా శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

జీపీఎస్, ఆటో పైలెట్ సహాయంతో రిమోట్ ద్వారా లేదా ఎల్సీడీ మొబైల్లో అగ్రిమీట్/ అగ్రి అసిస్టెంట్ యాప్ ద్వారా ముందుగా పొలంపైన సెట్ చేసిన ఎత్తులో నిర్దిష్టమైన వేగంతో, నిర్దిష్టమైన దిశలో పిచికారి చేసేందుకు డ్రోన్కు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తారు. ప్రస్తుత మార్కెట్లో స్థాయిని బట్టి ఒక డ్రోన్ ధర రూ.3 నుంచి రూ.12 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. 12-16వేల ఎంఎహెచ్ లిథియం పాలిమార్ బ్యాటరీతో 10లీటర్ల డ్రమ్ము, ఒక జత బ్యాటరీతో డ్రోన్ బరువు 13 కేజీల వరకు ఉంటుంది. ఒకసారి ఒక జత బ్యాటరీతో ఒక ఎకరానికి కేవలం 10 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చు. సిగ్నల్ పోయిన, మందు అయిపోయాన, బ్యాటరీ తగ్గిపోయిన, పిచికారి పూర్తయినా డ్రోన్ మొదట ఉన్న చోటకే తిరిగి వస్తుంది. డ్రోన్ ద్వారా పిచికారి పూర్తి చేసినది, ఇంకా చేయాల్సింది. చేస్తున్న ప్రదేశాన్ని మొబైల్ యాప్లో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో చూడవచ్చు. దీన్ని వినియోగించే వ్యక్తికి ప్రభుత్వ క్లియరెన్స్ తో ఎంఎం పాటు డీజీసీఏ వారి నుంచి అనుమతి తప్పనిసరి.

## రైతులకు ఎంతో ఉపయోగకరం

డ్రోన్ స్ప్రే రైతులకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాం. డ్రోన్ వినియోగం ద్వారా పురుగు, తెగుళ్లు కనిపించిన వెంటనే పిచికారి చేసి వ్యాప్తిని అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మొక్కలకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా, పొలంలో దిగకుండా దూరం నుంచే సమర్థవంతంగా పిచికారి చేయవచ్చు. డ్రోన్ తో పిచికారి వల్ల యువతకు కూడ ఉపాధి దొరుకుతుంది. పరిశోధనల ఫలితాలను విశ్వ విద్యాలయానికి నివేదించిన అనంతరం స్థానికంగా రైతులకు డ్రోన్ స్ప్రే సేవలను అద్దె రూపంలో అందించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందిద్దాం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

పేద ప్రజల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా,తమిళనాడు రాష్ట్ర గవర్నర్గా పని చేసిన కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని, రాజకీయ, ప్రజా సేవా రంగాలలో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పని చేసిన సమయంలో సంక్షేమ పథకాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషించారని, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్ను సమర్పించారని తెలిపారు.రాజ్యాంగానికి నిబద్ధత చూపుతూ తమిళనాడు గవర్నర్గా నిష్పక్షపాతంగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తెలిపారు.మహనీయుల వర్ధంతి,జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తితో భావితరాలకు దేశ త్యాగధనుల ఆదర్శాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, కుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాల స్ఫూర్తితో

# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయులు అందరిని స్మరించుకుంటూ వారి త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కలిసి కృషి చేద్దామని అన్నారు. తెలంగాణ సాయుధం పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బహుజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్గా పనిచేసిన కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పనిచేసే 16 సార్లు ఆర్థిక మంత్రి హెూదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మేధావి అని తెలిపారు.మహనీయుల త్యాగాలను,సేవలను భావితరాల వారికి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, ఆసిఫాబాద్ మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న, యాదవ, వైశ్య సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి**

వినియోగించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు,మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. కళాశాల విద్యార్థులు చెడు



వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఏకాగ్రతతో కష్టపడి చదివి సాధించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ అసుపత్రిని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని,నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్బు,కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ కవిత,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య నుండి విద్యార్థులను సైన్స్ వైపు మళ్ళించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రాథమిక విద్య నుండి విద్యార్థులకు సాంకేతికత వైపు మళ్ళించే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ వార్డు నం.2 పరిధిలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఇన్స్పైర్ శిక్షణా కార్యక్రమానికి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,విద్యాశాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ అనేది జీవన సమస్యను పరిష్కరిస్తుందని, సైన్స్ నేర్చుకోవడం కేవలం సైంటిస్ట్, ఇంజనీర్



కావడం కోసం కాదని, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సాంకేతిక వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ రోజులలో ప్రపంచమంతా సైన్స్ వైపు అడుగులు వేస్తుందని, ఇన్స్పైర్ ప్రదర్శనల కొరకు జిల్లా స్థాయిలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఐడియా కాంపిటీషన్ నిర్వహించి ప్రతి పాఠశాల నుండి ఐదుగురు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించాలని తెలిపారు. విద్యార్థులలో సైన్స్ పై ఆసక్తి పెరిగేలా వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించి అవగాహన కల్పించాలని తెలిపారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్యం నుండి ప్రతి విద్యార్థి సైన్స్ వైపు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, తాను కూడా సైన్స్ ఇన్స్పైర్ మెరిట్ స్కాలర్షిప్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశానని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలను సేకరించి వారిని ఇన్స్పైర్ ప్రాజెక్టు దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, మండల విద్యాధికారి ప్రభాకర్, సైన్స్ జిల్లా అధికారి కటకం మధుకర్,ఎఫ్.ఎ.ఓ.దేవాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రిసోర్స్ పర్సన్లు తిరుపతయ్య,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బడికి పొమ్మంటారా బురద గుంటలో పడి చావమంటారా ?

**- రోడ్లు ఇట్ల బడికి పోయేది ఎట్లా అంటూ విద్యార్థుల ధర్నా రాస్తారోకో**

**కాగజ్నగర్, జూలై 4, సూర్య మేజర్ న్యూస్:** కాగజ్‌నగర్ నుండి దహెగాం మండలానికి వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం విద్యార్థులు రాస్తారోకో చేశారు. బట్టుపల్లి, అందవెల్లి గ్రామాల మధ్య అసంపూర్తిగా వదిలివేసిన సుమారు 0.5 కిలోమీటర్ రోడ్డు బురదమయంగా మారింది.
దీంతో ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో రాస్తారోకో చేస్తున్న రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న కాగజ్ నగర్ ఎంపీడీవో కోటప్రసాద్ అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి, పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం అక్కడికి కాగజ్నగర్ తహసిల్దార్



మధుకర్ చేరుకున్నారు. రోడ్డు మరమ్మతులకు సంబంధించి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో సెల్ఫోన్లో మాట్లాడారు. 2 గంటల పాటు విద్యార్థులు రాస్తారోకో చేయడంతో రవాణా స్తంభించి పోయిందని ఉన్నతాధికారులకు వివరించారు. 2 రోజుల్లో తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని ఆర్ అండ్ బి ఈ తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న కాగజ్నగర్ తాహసిల్దార్ మధుకర్, ఎంపీడీవో కోట ప్రసాద్ విద్యార్థులను సముదాయించి, రాస్తారోకోను విరమింప చేశారు. అంతకు ముందు కలెక్టర్ వెంకటేష్ దోత్రే వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల క్రితం ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు ఇదే బురదలో నాట్లు వేసి మర్చిపోయినట్లు ఆరోపించారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి రోడ్డు వేయించాలని విద్యార్థులు, యువకులు డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆందోళన విరమించడంతో కాగజ్ నగర్ రూరల్ ఎస్సై సందీప్ కుమార్, ఇస్గాం ఎస్సై కళ్యాణ్ లు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# ఘనంగా మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య జన్మదిన వేడుకలు

**శ్రీరాంపూర్, జులై 04, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య 1933 జులై 4వ తేదీన ఆదెమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారని, కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేయడం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వివిధ శాఖల మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని,



అలాగే తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర గవర్నర్గా వీరు సేవలందించారని, వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, డీజీఎం ఐఈడి రాజన్న, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, డీజీఎం లా శిరీష రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, సీనియర్ పర్సనల్ పి. కాంతారావు, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ సెక్రటరీ సందీప్, జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు సింగరేణి క్వార్టర్లు కేటాయించండి

**- టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జిఎం కు వినతి పత్రం**

**మందమర్రి, జులై 4, సూర్య మేజర్ న్యూస్** సింగరేణి ఏరియాలోని వర్కింగ్ జర్నలిస్టులకు సింగరేణి ఖాళీ క్వార్టర్లు



ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, కార్యదర్శి సత్యగౌడ్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్‌కు వినతి పత్రం అందించారు. శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయ ఛాంబర్లో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిఎం దేవేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు మాట్లాడుతూ సింగరేణి ప్రగతి యజ్ఞంలో మేము సైతం భాగస్వాములుగా కొనసాగుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా, ప్రజా క్షేత్రంలోనీ సమస్యలను ప్రభుత్వం ముందుంచి, వాస్తవ విషయాలను బాహ్య ప్రపంచానికి అందించాలనే తపనతో ఎటువంటి ఆదాయం లేకుండా స్వయంకృషి సాధనతో అక్షర పోరాటం చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఏరియాలో ఖాళీగా ఉన్న సింగరేణి సంస్థ క్వార్టర్‌లను యాజమాన్యం కేటాయించాలని కోరామని తెలిపారు. కార్మికులకు, పాఠకుల ముందు నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసే క్రమంలో ఎన్నో ఆంక్షలు, అవరోధాలను తట్టుకుంటూ, ప్రతి సమస్యను తమ భుజస్కంధాలపై వేసుకుని అహర్నిశలు వార్తలకై పరుగులు పెడుతూ ప్రతి సమస్య పట్ల వారధిగా కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులపై సింగరేణి యాజమాన్యం మానవీయ దృక్పథంతో మాపై సానుభూతి చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీలు శ్రీనాథ్, మడ్డి వేణు గోపాల్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రటరీ సుమన్, కోశాధికారి భాస్కర్, సెక్రటరీ సురేష్, వీరాస్వామి, యూనియన్ నాయకుల, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అల్లూరి సీతారామరాజు

**భైంసా రూరల్, జూలై 04, సూర్య మేజర్ న్యూస్:** భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని దానికోసం పోరాడి 27 సంవత్సరాల వయసులోని దేశం కోసం తన ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజు జీవితం ఎంతో మందికి ఆదర్శమని అలాంటి మహనీయులను నిత్యం స్మరించుకోవాలని అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు గణపతి, పండరి, జి. రాజేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో మేకల మృతి

**నేరడిగొండ జులై 4 సూర్య మేజర్ న్యూస్** మండలంలోని బంధం గ్రామంలో విద్యుత్ తీగల తెగిపడి రెండు మేకలు మరణించాయి. బంధం గ్రామానికి చెందిన బద్దు సింగ్ పాళ్యడ్



అనే వ్యక్తికి సంబంధించినవి. ఆయన మాట్లాడుతూ తన యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేదని అన్న బాగాలేదని, మేకలే జీవనధారమని తెలిపారు. నా యొక్క మేకలు మరణించడంతో తనకు జరిగిన నష్టాన్ని విద్యుత్ అధికారులు విద్యుత్ శాఖ ద్వారా న్యాయం చేయాలని విద్యుత్ అధికారులను ఆయన కోరారు.

## మొబైల్ ఫోన్ చోరీ నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**సారంగాపూర్, జూలై 5, సూర్య మేజర్ న్యూస్**



సారంగాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలుడు మొబైల్ ఫోన్ చోరీ చేసి, డిజిటల్ పేమెంట్ యాప్‌ల ద్వారా డబ్బులను తీసుకోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు నిర్మల్ రూరల్ సీఐ ఎం. కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన దండు రవికిరణ్, నిర్మల్ పట్టణానికి చెందిన రవికుమార్ కలిసి నిర్వహిస్తున్న కిరాణా షాపులో వారం క్రితం సరుకులు కొనుగోలు చేస్తున్నట్లు నటించిన సదరు బాలుడు అదును చూసి వారి ఇద్దరి మొబైల్ ఫోన్లను దొంగిలించినట్లు. అనంతరం వారి ఫోన్ లలో ఉన్న ఫోన్ పే యాప్ ను ఉపయోగించి 33 వేల వరకు డబ్బులను ఇతర ఖాతాలకు బదిలీ చేసి నగదు తీసుకున్నాట్లు, వారు వెల్లడించారు. మైనర్ బాలుడు దొంగతనం చేసిన సదరు ఫోన్‌లో ఫోటోలు తీసుకోవడంతో ఆ ఫోటోలు అసలు యజమానికి లింక్ ఉన్న గూగుల్ అకౌంట్ కు రావడంతో దొంగతనం చేసిన వ్యక్తి ఫోటోలను అందించడంతో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నిందితున్ని చాకచక్యంగా శుక్రవారం రోజు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మైనర్ బాలుడు నుండి 38 వేల రూపాయల నగదు, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. చోరీ కేసును త్వరితగతిన చేదించిన రూరల్ సీఐ ఎం. కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది ఆకాష్, వినోద్, ప్రణీత్, లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల, ఎఎస్పీ రాజేష్ మీనన్, అభినందించారు.

## డాక్టర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**రెబ్బెన, జులై 04, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ఏరియా గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ కే రోశయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిఎం ఎం విజయభాస్కర్ రెడ్డి రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ముఖ్య మంత్రి గా, ఆర్థిక శాఖ మంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో రోశయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



ఎస్ ఓ టు జి ఎం రాజమల్లు, డీజీఎం (ఐ ఈ డి) ఉజ్వల్ కుమార్ బెహేర, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, డీజీఎం (సివిల్) మదినా బాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్ ఏరియా సర్వే అధికారి అప్సర్ పాషా డివైపిఎం రాజేశ్వర్ రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జులై04,సూర్య మేజర్ న్యూస్ :** వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యాన్ని కాపాడుతూ భావి తరాలకు సహజసిద్ధమైన వాయువును అందించేందుకు ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖలకు మొక్కలు నాటేందుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాతమంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా భవన్ నిర్మాణ పనులను సందర్శించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం

**జన్నారం, జూలై 04, సూర్య మేజర్ న్యూస్ :** ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను శుక్రవారం స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై అనూష మాట్లాడుతూ సీసీ కెమెరాలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని దొంగతనాలతో పాటు,ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. ఈ సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నర్సయ్య,లింగన్న, ఉపాధ్యక్షుడు ఎంబడి మల్లేశం, కోశాధికారి చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి వెంకట్, సభ్యులు సత్యనారాయణ,వేణుగోపాల్ గుప్తా,పవన్,రాజేందర్,శ్రీనివాస్,మహేష్, సత్యం, మురళీధర్,ఐలవేణి నరసయ్య, ఎంబడి మల్లేష్, వెంకట ఫణి రాజు,శంకర్, యశోద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## చత్తీస్గఢ్ రాష్ట్ర ఆదివాసి ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గా సునీల్ జాదవ్

**ఉట్నూర్ జులై 4 సూర్య మేజర్ న్యూస్:** మూడు రోజులపాటు జరిగిన ఆదివాసి ట్రైనింగ్ క్యాంప్ కార్యక్రమంలో పిసిసి మాజీ అధ్యక్షులు మోహన్ మర్కంజిని బ్యాడ్జితో స్వాగతం పలికిన సునీల్ జాదవ్ చత్తీస్గడ్ కంకేర్ జిల్లా భాను ప్రతాప్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గం భాను ప్రతాపూర్‌లో ఈనెల 2 తారీకు నుండి 4 తారీఖు వరకు జరిగిన మూడు కార్యక్రమంలో శిక్షణ శిబిరం ఇన్చార్జిగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఆదివాసి ట్రైనింగ్ ఇంచార్జ్ రాహుల్ బల్ , రాజ్యసభ సభ్యురాలు కులో దేవి ,చత్తీస్గడ్ రాష్ట్ర ఆదివాసి అధ్యక్షులు జనక్ రామ్ ధ్రు జ జి స్థానిక శాసన సభ్యురాలు సావిత్రి మండావిజి , మొహాల మాన్పూర్ శాసనసభ్యులు ఇంద్ర సహామండావి,జిల్లా అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ సుభద్ర సలాం రాష్ట్ర ముఖ్య నాయకులు జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఖాళీ క్వాటర్లను ఇవ్వాలి

## - శ్రీరాంపూర్ జీఎంకు టీ డబ్ల్యు జె ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**శ్రీరాంపూర్,జులై4,సూర్య మేజర్ న్యూస్** టీడబ్ల్యు జె ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌కు వర్కింగ్ జర్నలిస్టులకు ఖాళీ క్వార్టర్లు ఇవ్వాలని శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మిట్టపల్లి మధు,సత్యగౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మధు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు అహర్నిశలు ప్రజా సమస్యల పై పోరాడుతూ తమ సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని, కనీసం ఉండడానికి సరియైన వసతి లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుకు సింగరేణి సంస్థ ఖాళీ క్వార్టర్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ శ్రీనాథ్,వేణుగోపాల్ గౌడ్, జాయింట్ సెక్రటరీ సుమన్,కోశాధికారి భాస్కర్,సెక్రటరీ సురేష్,జర్నలిస్ట్ నాయకులు పాలుగోన్నారు.




## నక్షత్ర హాస్పటల్‌ను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్

### - మెడికల్ సర్వీసుల పై ఆరా

**అదిలాబాద్ జులై 4 సూర్య మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని నక్షత్ర హాస్పటల్ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సా విధానాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాల పై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు, చార్జెస్ బోర్డులు, కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ వ్యవస్థ స్కానింగ్, డయాగ్నస్టిక్ సర్వీసుల ప్రమాణాలు, ఆరోగ్య శ్రీ, ఇతర ఆరోగ్య బీమా సేవలు, డ్రగ్స్ రిజిస్టర్ మెడికల్ నిల్వల నిర్వహణ , రిజిస్టర్లు పరిశీలించారు.కలెక్టర్ ఆసుపత్రికి విచ్చేసిన రోగులతో స్వయంగా మాట్లాడి, వారు పొందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఆసుపత్రుల భాద్యతను గుర్తుచేసే విధంగా, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా సేవలందించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కొన్ని లోపాలను గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రి యాజమాన్యానికి తగిన సూచనలు చేశారు.హాస్పిటల్ యందు కార్డియాక్ కన్సల్టెంట్ డాక్టర్ పేరును డీఎంహెచ్వో ఆఫీసులో రిజిస్టర్ చేయనందుకు నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్ఓ కి ఆదేశం ఇవ్వడం జరిగింది విసిటింగ్ డాక్టర్స్ పేరుని విధిగా డిఎంహెచ్ఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రోగులకు సంబంధించిన బిల్లు ను ప్రింటెడ్ కాపీలో ఇవ్వాలని సూచించారు.రేట్ చాట్ ను స్పష్టంగా రెండు భాషలో పేమెంట్ కి స్పష్టంగా కనబడేటట్టు ప్రదర్శించాలని, రేట్ చాట్ కంటే అధిక బిల్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఆరోగ్య శ్రీ కార్డు సేవల. ఇన్సూరెన్స్ పై పూర్తిగా రోగికి,వాళ్ళకి సంబంధించిన వారికి అవగాహన కలిగించాలని సూచించారు.స్కానింగ్ సర్వీసులకు సంబంధించిన అధికారిక సర్టిఫికెట్లు,లింగ నిర్ధారణ నిషేధం బోర్డు ప్రదర్శించాలని సూచించడం జరిగింది , మెడికల్ షాప్ ను తనిఖీ చేసి లైసెన్స్ కలిగిన ఫార్మాసిస్ట్ పని చేయాలని, షెడ్యూల్ ఎక్స్ క్యాటగిరికి సంబంధించిన మందులకు లైసెన్స్ లేదని, షెడ్యూల్ హెచ్-1 రిజిస్టర్ మెయింటైన్ చేయక పోవడం,తదితర పరిశీలనలో ఈ లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ యాక్ట్‌కి విరుద్ధంగా ప్రవర్తించే హాస్పిటల్స్ పై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన వ్యక్తి నుండి సమాచారం తీసుకున్న కలెక్టర్ అంతకుముందు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకున్న వ్యక్తితో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడారు. వైద్యసేవల విషయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఏవైనా అధిక ఫీజులు వసూలు చేశారా అనే ప్రశ్నకు, సదరు వ్యక్తి అలాంటిదేమీ లేదని, వైద్య సేవలు మెరుగ్గా అందించారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, శ్రీధర్, డాక్టర్ సందీప్ ఐత్వార్, డాక్టర్ శిల్ప, ఆరోగ్య శ్రీ టీమ్ లీడర్, తదితరులు ఉన్నారు.




## దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో

# నడవాలి...కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ జులై 4 సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగ నివాళులు అర్పించారు. అదుగుజాడల్లో నడుస్తూ,ఆయన చేసిన పోరాటాలు నేటి యువత తెలుసుకోవాలని



సూచించారు. అనంతరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేతే కే.రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరిగింది.ఆయన చేసిన సేవలను రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంఎల్‌పి పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అధికారులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసిన తాళం వేసినట్టే ఉండగా రైతు వేదికలో చోరీ

### - 3 లక్షల విలువ గల దృశ్య శ్రవణ పరికరం, రెండు సౌండ్ బాక్స్ లు అపహరణ.

**బెల్లంపల్లి, జూలై 04, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధి లంబాడి తండా గ్రామ శివారులోని గురిజాల రైతు వేదికలో గురువారం అర్ధ రాత్రి చోరీ జరిగింది. మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ ఏ ఈ వో శ్రీనివాస్‌లు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో రైతు వేదిక వద్దకు వచ్చి తాళం తీసి చూడగా దృశ్య శ్రవణ యూనిట్, రెండు సౌండ్ బాక్స్ లు లేవని తెలిపారు. ఎవరో చోరీ చేసి ఎత్తుకు పోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై తాళ్ళ గురిజాల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా సంఘటనా స్థలాన్ని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, ఎస్సై సుంచు రమేష్ లు పరిశీలించారు. వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజా నరేందర్ లు ఉన్నారు. ఏ ఈ వో శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అఫ్జలొద్దీన్ తెలిపారు. కాగా వేసిన తాళం వేసి ఉండగానే ఈ చోరీ జరగడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

## ఎరువులు కృతిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**బేల, జులై 4, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో సరిపడా యూరియా అందుబాటులో ఉందని జిల్లా ఏడిఏ శ్రీధర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులు, గోదాములను వ్యవసాయ అధికారి సాయి తేజ రెడ్డి తో కలిసి ఆకస్మి కంగా తనిఖీ చేసి దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి 100 టన్నుల యూరియా హాకా సెంటర్ కు పంపిణి చేశామన్నారు.త్వరలోనే సహకార సంఘాలకు యూరియా పంపిణి చేస్తామన్నారు.ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా, డీఏపీ అందుబాటులో ఉందన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండలగా తహసిల్దార్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, హౌసింగ్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు,వైద్యాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన, 3 నెలల సన్న బియ్యం పంపిణీ,వన మహోత్సవం- 2025లో మొక్కలు నాటుట, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వర్షాకాలంలో వ్యాధులను నియంత్రణ, గురుకులాల పర్యవేక్షణ, పంచాయితీలలో పారిశుధ్యం, ఖరీఫ్ లో యూరియా, డి.ఎ.పి. లను అవసరమైన మేర సమకూర్చడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో జిల్లాలో 4 వేల 200 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, తిరస్కరించినట్లయితే, తిరస్కరణకు సంబంధించిన కారణాలను దరఖాస్తుదారుడికి వివరించాలని తెలిపారు. న్యాయపరంగా పరిష్కరించే దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ



వరకు పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తుదారుడికి నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో 3 నెలల కోటా సి.ఎం.ఆర్. బియ్యం బై సంబంధిత రైతు మిల్లుల యజమానులతో సమీక్షించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన 51 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపంలో ఉంచాలని, ప్రతిరోజు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తి చేయాలని, ఉపాధి హామీ కూలీలతో ప్రతిరోజు గుంతలు తవ్వించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో కానీ ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలెట్ గ్రామాలతో పాటు మిగతా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని, మార్కవుట్, బేస్ మెంట్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు పూర్తయిన గృహాల వివరాలు సేకరించి సంబంధిత లబ్ధిదారుడి ఖాతాలో నిధులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులకు వివరించి నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వారంలో ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం డ్రై డేలు నిర్వహించాలని తెలిపారు. దోమల వృద్ధిని నియంత్రించేందుకు నీటి నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ఆయిల్ బాల్స్, బ్లీజింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇతర శాఖల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నెలలు నిండిన గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఏకరూప దుస్తులు, నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట సాగు కొరకు యూరియా, డి.ఎ.పి. కొడత లేకుండా అవసరమైన మేరకు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వ్యవసాయ శాఖ ఎ.డి. మిలింద్, హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో అన్ని సదుపాయాలు కల్పించాలి.

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి జిల్లా అధికారులు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్ళతో విద్యార్థులకు కల్పించవలసి సదుపాయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన చేయాలని తెలిపారు.విద్యారంగాన్ని ఐలోపేతం చేస్తూ సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్న పాఠశాలలు,వసతి గృహాలకు సొంత భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని మైనార్టీ సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిభా వూలే, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, గిరిజన సంక్షేమ వసతి గృహాల వారిగా సంబంధిత అధికారులతోసమీక్షించారు.ఆయా విద్యా సంస్థలలోని మంజూరైన విద్యార్థుల సంఖ్య, ప్రస్తుతం ఉన్న విద్యార్థులు,పాఠశాల భవన స్థితి,వసతి గదులు, పడకలు, మూతశాలలు,శౌచాలయాల వివరాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులు పౌష్టికాహారం అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు వసతి గదులు, వంటశాల, మూత్రశాలలు,పరిసరాలను శుభ్రపరచాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రాజేశ్వరి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాధితులకు

# ప్రభుత్వం చేయూత

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని జన్నారం మండలం చింతగూడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి వుదారి రాజన్న, కుమారుడు వుదారి సత్యనారాయణలు ఒకే రకమైన కండరాల వ్యాధితో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల అదుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం- హైదరాబాద్ నుండి అందిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం వారి కుటుంబాన్ని సంప్రదించి వివరాలు నిర్ధారించిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా కదలలేని స్థితిలో ఉన్న పుదారి రాజన్న, సత్యనారాయణల కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి చౌకధరల దుకాణం ద్వారా ప్రతి నెల 18 కిలోల బియ్యం అందించడం జరుగుతుందని, సత్యనారాయణ దివ్యాంగుల వర్గం క్రింద నెలకు 4 వేల 16 రూపాయలు చేయూత పెన్షన్ పొందుతుడగా, పుదారి రాజయ్య 2 వేల 16 రూపాయల వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం రాజయ్య వైకల్యాన్ని నిర్ధారించేందుకు స్లాట్ బుక్ చేసి వైకల్య ధృవీకరణ పత్రం జారీ చేయబడిన తరువాత వృద్ధాప్య ఫించన్న దివ్యాంగ ఫించన్ సవరించడం తీసుకుంటుందని, తద్వారా వారికి అధిక ఫించన్ మొత్తం లభిస్తుందని తెలిపారు.వారిరువురికి మెరుగైన చికిత్స అందించడం కోసం ప్రభుత్వ ఖర్చులతో వారిని హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్చాలని ప్రతిపాదించబడిందని, వారి సమ్మతితో లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రస్తుతానికి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద పలియేటివ్ (ఉపశమనకారకం) కేర్ యూనిట్ ద్వారా జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించడంతో పాటు వారికి వీల్ చైర్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం వారి చికిత్స కొరకు ఇప్పటికే చేసిన వైద్య బిల్లులతో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

### సమాజంలోని అన్ని వర్గాలకు

# సమాన అవకాశాలు

### ...జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్ నగర్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రి అన్నారు. శుక్రవారం



జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్.పి.ఎం. క్లబ్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, యూనిట్ హెడ్ ఎ.కె. మిశ్రాలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను తీర్చడంలో సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని, సామాజిక సంక్షేమం పట్ల సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం తమ నిబద్ధతను చాటిందని అభినందించారు. అనంతరం 20 మంది దివ్యాంగులకు మోటార్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్. పి. ఎం. జనరల్ మేనేజర్లు, విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుడు అనుమానాస్పద మృతి

**రామకృష్ణాపూర్, జులై 04, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ సింగరేణి సివిల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న గొల్లపల్లి శ్రీనాథ్ తీవ్ర జ్వరంతో బాధపడుతు శుక్రవారం మరణించడం జరిగింది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తీవ్ర జ్వరం, కడుపునొప్పితో బాధపడుతున్న కుమారుడిని స్థానిక భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆర్ఎంపి డాక్టర్ నగేష్ వద్దకు ప్రథమ చికిత్స నిమిత్తం తీసుకు వెళ్ళగా ఇంజక్షన్ చేసి మందులు ఇవ్వడం జరిగింది, ఇంటికి తీసుకువెళ్లిన ఒక గంట వ్యవధిలోనే ఫిట్స్ రావడం జరిగింది, తదుపరి చికిత్స నిమిత్తం మంచిర్యాల్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందడం జరిగింది, వైద్యం వికటించడంతోనే తన కుమారుడు మృతి చెందినట్లు మృతుని తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతుని శవ పరీక్ష నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.






## ఆత్మ కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు -సింగారపు స్వామి

**నేరడిగొండ సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన సింగారపు స్వామిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా సింగారపు స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఆడ గజేందర్ కు యువజన నాయకుడు బద్ధం పోతారెడ్డికి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.



## సత్వరమే బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ సేవలు

### సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి

**మందమర్రి, జూలై 4, సూర్య మేజర్ న్యూస్**

బొగ్గు గనుల్లో పని చేస్తున్న సింగరేణి కార్మికులకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) సేవలు అందించేలా చర్యలు చేపట్టినట్లు సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరిపచౌరి స్పష్టం చేశారు. ఏరియాలోని జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎంపిఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు సి-కేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ పెన్షన్ కి సంబం ధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే




పద్ధతిని అమలు చేశామన్నారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్ పెన్షన్ క్లైములు సెటిల్ చేస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఏరియా జిఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రయాస్ ద్వారా సీఎంపిఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటు న్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీఎంపిఎఫ్ రీజినల్ కార్యాలయ సిబ్బంది, అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నియోజకవర్గంలో గల రిజర్వాయర్ చెక్ డ్యాముల పనుల పురోగతి . దేగామ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై సమీక్ష సమావేశం 19 కొత్త చెరువులకు ప్రతిపాదనలు**




**నేరడిగొండ జులై 4 సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లాలోని పెనుగంగ భవన్ లో ఇరిగేషన్ శాఖ అధికారులతో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో నియోజకవర్గంలోని సమస్యలపై ఆరా తీసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మాట్లాడుతూ పిప్పల కోటి, దిగంబ రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం తేజాపూర్, బుగ్గారం, పిప్పిరి,లిఫ్ట్ ఇరిగేషన్ లపై సమీక్షించారు. జిల్లాలోని అడిగామ, కజ్జార్ల, మత్తడి వాగు,చింతల్ బోరి, పురుషోత్తంపూర్ సీత గొంది, మొదలగు కెనాల్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల దేవాలయం వద్ద అలాగే మత్తడివాగు బ్రిడ్జి నిర్మాణం పనులపై సమీక్షించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న 11 చెక్ డ్యాముల పనుల పురోగతులపై అడిగి తెలుసుకున్నారు. పిప్పల్ కోటి, చనక కొరట, ప్రాజెక్టుల భూ సేకరణ పై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సంబంధిత అధికారులతో నియోజకవర్గంలో ఉన్న అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులకు తెలియజేశారు. రైతులకు ఎలాంటి నష్టం గాని ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. బోథ్ నియోజవర్గంలో నూతనంగా కావలసిన అవసరాలపై ప్రతిపాదనలు పంపాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## పీఆర్సీ గడువు ముగిసి రెండేళ్లయింది

### ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్

**ముధోల్,జూలై 04,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో 1.7.2023 నుండి అమలు చేయవలసిన రెండో పీఆర్సీ గడువు ముగిసి నేటికి రెండేళ్లు పూర్తి అయిందని ఎస్టీయూ టియస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్ అన్నారు.ముధోల్ మండలంలో పలు పాఠశాలల్లో చేపట్టిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా చించాల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతులు వివాదరహితంగా ఉండాలంటే శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం బదిలీలు,పదోన్నతుల చట్టం చేయాలని సూచించారు. ఇలాంటి చట్టం పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో అమలు జరిగిందని గుర్తు




చేశారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల పునర్విభజనకు సంబంధించి 2018లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం కొత్తగా సర్వీస్ రూల్స్ రూపొందించి, ఎంఈవో,డిప్యూటీ ఈవో,డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో 9 ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయ పోస్టులు లేవని,వాటి మంజూరు కోసం సంఘ పక్షాన కృషి చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల మంజూరు కోసం హామీ మేరకు ప్రతి నెలా 700 కోట్లు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన హెల్త్ కార్డులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులను వెంటనే పాత పెన్షన్ విధానంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకోసారి ఇచ్చే కరువుభత్యం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి సారి అడిగే పరిస్థితి మారాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్,జె. లక్ష్మన్,రాష్ట్ర బాధ్యులు ఎన్. నాగభూషణ్,జిల్లా నాయకులు టక్కన్ రమేష్,పి.గంగాధర్,రాజశేఖర్,రవి జాదవ్,మండల బాధ్యులు రాజేశ్వర్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

**నస్పూర్, జులై 4, సూర్య మేజర్ న్యూస్:**

నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం టు బూత్ లెవెల్ ఆఫీసర్స్ ప్రోగ్రాంలో భాగంగా, శుక్రవారం నస్పూర్ సీ.సీ.సీ సింగరేణి గెస్ట్ హౌస్ లోని, సమావేశ మందిరం లో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫామ్ 6, 7, 8, 8ఏ, ల పై అవగాహన కల్పించామని అన్నారు. జులై 1 వరకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ, ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ ఎమ్మార్వో, మాస్టర్ ట్రైనర్స్ గా సత్తయ్య, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారి పర్యటన

**రెబ్బెన, జులై 04, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి పర్యావరణ, అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయభాస్కర్ రెడ్డి తో కలిసి బెల్లంపల్లి ఏరియా లో శుక్రవారం రోజున పర్యటించారు. గోలేటి సి హెచ్ పి వద్ద మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు.. గోలేటి



లోని నర్సరీ లో పర్యటించి మొక్కల రకాలు వాటిని సంరక్షిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. వచ్చే ఏడాది మరిన్ని మొక్కలు అధికంగా పెంచాలని సూచించారు. అటవీ భూములను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కె రాజమల్లు, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్, జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ టెన్త్, ఇంటర్లో ప్రవేశాలు

## ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సాప పండరి

**భైంసా టౌన్,జూలై 04,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నందు ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఈ నెల 11వ తేదీ వరకు ఎటువంటి అదనపు ఫీజు లేకుండా అడ్మిషన్లు మీ సేవలో లేదా ఇంటర్నెట్లో చేసుకోవాలని వేదం హైస్కూల్ భైంసా కోఆర్డినేటర్ సాప పండరి తెలిపారు.ప్రభుత్వం అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి,మధ్యలో చదువు మానేసినటువంటి యువతి యువకులకు, బాలబాలికలకు, గృహిణులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఈ అవకాశం కల్పించిందని అన్నారు.ఎటువంటి చదువులు చదవని వారు,14 సంవత్సరాలకు పైబడిన వారు సైతం పదవ తరగతి చదవవచ్చు అని,ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకునే అవకాశం కలదని,తెలుగు,ఇంగ్లీష్, హిందీ,ఉర్దూ మాధ్యమాలలో అడ్మిషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. పదవ తరగతిలో చేరే అభ్యర్థులు మీరు చదివిన ఏదో ఒక తరగతి టిసి,ఆధార్, క్యాస్ట్ సర్టిఫికెట్, పాస్ ఫోటో-ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ తీసుకునేవారు పదవ తరగతి లాంగ్ మెమో, ఆధార్, క్యాస్ట్ సర్టిఫికెట్, పాస్ ఫోటో తీసుకువెళ్లి మీ సేవలో అడ్మిషన్ కావాలన్నారు. ఇట్టి సర్టిఫికెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్లకు,ఉన్నత చదువులకు వర్తించునని,సరళమైన పదాలతో, సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చు అని,యువకులు అగ్నివీర్,అగ్నిపత్, కానిస్టేబుల్,మహిళలు అంగన్వాడి టీచర్లుగా,ఆశ వర్కర్లుగా,ఏఎన్ఎమ్ గా పలు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులని ఇట్టి సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9848227016 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని తెలియజేశారు. తరగతులను పరిశీలిస్తున్న స్టేట్ కోఆర్డినేటర్ కవిత, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్.